

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి



గురువారం 7 ఆగస్టు 2025 7 పేజీలు


### జీవితాన్ని అంకితం చేసిన గొప్ప త్యాగశీలి

# ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తెలంగాణ సమాజం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప త్యాగశీలి ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసిన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని రంగాలలో వెనుకబడిన తెలంగాణ సమాజాన్ని చైతన్య పరిచేందుకు ఆచార్య జయశంకర్ తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. ముఖ్యంగా ఉన్నత విద్యావంతుడైన ఆయన తెలంగాణ సమాజానికి జరుగుతున్న అన్యాయాలను చూసి చెలించి అన్ని దశల తెలంగాణ ఉద్యమాలలో క్రియాశీలకంగా పాల్గొని తన రచనలు, ప్రసంగాల ద్వారా తెలంగాణ సమాజాన్ని తట్టి లేపి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరి పోశారన్నారు. కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ గా వేలాదిమంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి మార్గదర్శక నిలిచారని ఆయన అడుగుజాడల్లో తెలంగాణ సమాజ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, కలెక్టరేట్ ఏవో, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, టీఎన్జీవో, టీజీవో నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### ఆచార్య జయశంకర్

# ఆశయాల సాధనకు కృషి

### - జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ ఆశయాల సాధనకు కృషి చేద్దామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, అదే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతిని పురస్కరించుకుని నిజామాబాద్ నగరంలోని కంఠేశ్వర్ చౌరస్తా వద్ద గల ఆచార్య జయశంకర్ విగ్రహానికి కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ సహాయ అధికారి నర్సయ్య, వివిధ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆచార్య జయశంకర్ జయంతిని అధికారికంగా నిర్వహించ ్డం జరుగుతోందన్నారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. తెలంగాణ సాధన కోసం ఆచార్య జయశంకర్ చేసిన కృషిని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు సుదాం లక్ష్మి, బుస్స ఆంజనేయులు, బుస్సాపూర్ శంకర్, బీ.సీ విద్యార్థి సంఘం నాయకుడు శ్రీనివాస్, ఎం.రాజేశ్వర్, హన్మాండ్లు, చారి తదితరులు పాల్గొన్నారు.

### మహారాష్ట్ర నుంచి హైదరాబాద్‌కు

# గంజాయి రవాణా

### - నలుగురి అరెస్టు గంజాయి స్వాధీనం

### - 2.100 కిలోల ఎండు గంజాయి స్వాధీనం..

2లో

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**



# పోచారం ప్రాజెక్టు నీటి విడుదల

**సూర్య నాగిరెడ్డిపేట్**

- ఖరీఫ్ లో 10,500 ఎకరాల్లో పంటల సాగు
- రైతులు నీటి నీ పొదుపుగా వాడుకోవాలి
- జిల్లా నీటిపారుదల శాఖ ఎస్సీ మల్లేష్



### మట్టి గణపతులను పూజిద్దాం

# పర్యావరణాన్ని రక్షిద్దాం

### - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



నిజామాబాద్ నగరంలోని పోచమ్మ గల్లీ రవితేజ యూత్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మట్టి గణపతి విగ్రహ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్య నారాయణ భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు... పెరుగుతున్న కాలుష్యన్ని దృష్టిలో (మిగతా 2లో)




# మహారాష్ట్ర నుంచి హైదరాబాద్‌కు గంజాయి రవాణా..

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:** మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా నుంచి నిజామాబాద్ మీదుగా హైదరాబాద్ కు తరలిపోతున్న ఎండు గంజాయి రవాణా రాకెట్ ను నిజామాబాద్ ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ సీఐ స్వప్న ఆధ్వర్యంలో ఛేదించారు.బుధవారం తెల్లవారు జామున నగర శివారులోని అర్సపల్లి శివారులో ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు విశ్వసనీయ సమాచారం మేరకు రూట్ వాచ్ చేస్తుండగా మహారాష్ట్ర నుంచి వస్తున్న టిఎస్ 33 సి 1393 కారును తనిఖీ చేశారు.ఈ తనిఖీలో కారులో 2.100 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు.గంజాయి రవాణా చేస్తున్న హైద్రాబాద్ లోని బహదూర్ పుర కు చెందిన మహ్మద్ మునావర్, బాలాపూర్ కు చెందిన మహ్మద్ ఇర్ఫాన్, చాంద్రాయణ గుట్ట కు చెందిన అమీర్ పాషా తో పాటు నిజామాబాద్ నగరంలోని ముజాహిద్ నగర్ కు చెందిన మహ్మద్ అన్వర్ లను అరెస్టు చేశారు.వారి నుంచి నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని,కార్ ను,గంజాయి సీజ్ చేశారు. సీజ్ చేసిన కారును గంజాయిని,నలుగురిని విచారణ కోసం ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ నిజామాబాద్ కు అప్పగించారు.ఈ దాడిలో ఎస్ ఐ లు రామ్ కుమార్,చారి తో పాటు సిబ్బంది హమీద్,శివా,రాజన్న, భీమన్న,ఆశన్న,రామ్ బచన్,సాయి ప్రసాద్ పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఇద్దరికీ రెండు రోజుల జైలు శిక్ష మరియు 200 రూపాయల జరిమానా

### - మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదు
### - రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటిద్దాం ! క్షేమముగా ఇంటికి చేరుకుందాం !!
### - జిల్లా ఎస్పీయం. రాజేశ్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి పట్టణ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పశ్చిమ బెంగాల్ రాష్ట్రం బైద్యాపూర్‌కు చెందిన డెకరేషన్ పనులు చేసే డేకల్ మెతే మరియు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం డోమఖాస్‌కు చెందిన పెయింటింగ్ పనులు చేసే రవీంద్ర చౌహాన్ అనే ఇద్దరు వ్యక్తులను కోర్టులో హాజరుపరచగా, గౌరవ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ టి. చంద్రశేఖర్ వారిద్దరికి ఒక్కొక్కరికి రెండు రోజుల జైలు శిక్ష మరియు రూ.200 జరిమానా విధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి గారు వాహనదారులకు సూచిస్తూ "మీ కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనం నడపవద్దు. మీ తప్పిదం వల్ల ఇతరుల ప్రాణాలు పోవచ్చు. కొందరు శాశ్వతంగాను, మరికొందరు జీవితాంతం మానసిక లేదా శారీరక వికారాలతో బాధపడే పరిస్థితి ఎదుర్కొంటారు. వాహనదారులు మీ గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవడమే కామారెడ్డి పోలీసుల ప్రధాన లక్ష్యం" అని ఎస్పి రాజేష్ చంద్ర స్పష్టం చేశారు.

## మాసానీపల్లి లో ఇంటింటికి మొక్కల పంపిణీ

**సూర్య, నాగిరెడ్డి పేట్**



మండలంలోని మాసానీపల్లి గ్రామంలో ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్ర మాన్ని నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శి సుభాష్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ప్రతి ఇంటికి ఐదు మొక్కలు తప్పనిసరిగా నాటి వాటిని సంరక్షించాలని కోరారు.మనిషి జీవనాధారం మొక్కలేనని చెట్లు ఉంటేనే క్షేమంగా ఉంటామని గ్రామస్తులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు సంగయ్య, కారోబార్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి పనులను వేగవంతం చేయాలి

### - కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

**సూర్య వేల్పూర్**

మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి సందర్శించారు .ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలోని పనితీరులను పరిశీలించారు. భూభారతి పనులను వేగవంతం చేయాలని సిబ్బందికి సూచనలు చేశారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులలో మాడ్యూల్స్ ప్రకారంగా ఎన్ని దరఖాస్తులు వచ్చాయి ఎంత మందికి నోటీసులు అందజేశారు ఎన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయి అనే వాటిపై ఆరా తీశారు. ప్రభుత్వం రైతులకు సమస్యలను తొలగించడానికి భూభారతి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని దీనిని సక్రమంగా నిర్వర్తించాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. నిబంధన ప్రకారం భూ సమస్యలు ఉన్నవారికి నోటీసులు ఇవ్వాలని త్వరితగతిన అయ్యే పనులకు మీ సేవల ద్వారా దరఖాస్తులు చేయించి పెండింగ్ పనులను పోస్ట్ చేయాలని తెలిపారు. రైతులకు ఏమైనా అపోహలు ఉంటే వివరించి చెప్పాలని సూచించారు.

## కుక్కల దాడిలో నలుగురికి తీవ్ర గాయాలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం లక్కోరా గ్రామంలో పిచ్చికుక్కలు కరవడంతో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామంలోని కుక్కల సంఖ్య ఎక్కువ కావడంతో తీవ్ర ఇబ్బంది లేదా అవుతున్నాయని ప్రజలు వా పోతున్నారు. కుక్కలు కరిచిన బాధితులను నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఇకనైనా అధికారులు దృష్టి సారించి కుక్కల నిర్మూలనకు కృషి చేయాలని అన్నారు.

## జాతీయ మానవ హక్కుల మండల కమిటీ

**ఆర్మూర్ సూర్య**



ఆర్మూర్ మండల జాతీయ మానవ హక్కుల నూతన కమిటీ సభ్యులను నియమించారు. జాతీయ మానవ హక్కుల కమిటీ ఆర్మూర్ మండల చైర్మన్ గా మహమ్మద్ ఇస్మాయిల్, వైస్ చైర్మన్ దొండి నారాయణ వర్మ, కస్తూరి సురేష్ లను నియ మిస్తూ రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. దీంతో నిజామాబాద్ జిల్లా చైర్మన్ గంట్యాల శ్రీకాంత్ నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మండల చైర్మన్ ఇస్మాయిల్ మాట్లాడుతూ సంస్థ విధి విధానాలను గౌరవిస్తూ అన్యాయాలను ఎదుర్కొంటూ సంస్థ మనుగడ కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జాతీయ మానవ హక్కుల కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ మహమ్మద్ యాసిన్ ఆదేశాల మేరకు ఆర్మూర్ మండల కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందన్నారు.

## జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

### - అదనపు కలెక్టర్స్ చందర్ నాయక్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



బుధవారం రోజున కామారెడ్డి జిల్లాలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ I జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ 2025అధికారి ఆధ్వర్యంలో జాతీయ నూలి పురుగుల నివారణ దినోత్సవ సమావేశము ను జిల్లా అధికారులతో నిర్వహించడం జరిగింది. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం 2025 సంవత్సరంకుగాను ఈ నెల ఆగస్టు 11వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఇట్టి జాతీయ నులిపురుగుల దినోత్సవం నాడు అనగా ఆగస్టు 11వ తేదీన కామారెడ్డి జిల్లాలోని 1 నుంచి 19 సంవత్సరాలు గల పిల్లలు అందరూ ఆల్బెండజోల్ మాత్రలను వేసుకోవాలని మరియు వారి తల్లిదండ్రులు 1 నుంచి 19 సంవత్సరాలు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించేలా చర్యలు తీసుకోవాలని, నులిపురుగుల వల్ల వచ్చే వ్యాధుల పట్ల ప్రజలలో అవగాహన పెంచాలని ఇట్టి జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధికారులకు సూచించారు.

## ప్రభుత్వ కార్యాలయాలు తనిఖీ

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక్కో శాఖలో పలు సమస్యలపై ఆరా తీశారు. వైద్యశాఖలోని సీజన్ వ్యాధిల పట్ల జాగ్రత్తలను పాటించాలని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచనలు చేశారు. ప్రజల ఆరోగ్య రీత్యా శ్రద్ధ వహించాలని సూచించారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై అధికారులకు తగు సూచనలు చేస్తూ త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేయించాలని తెలిపారు పనులపై అలసత్వం తగదని సూచించారు .

## మట్టి గణపతులను పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం

(మొదటి పేజి తరువాయి)

ఉంచుకొని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్క హిందువు మట్టి గణపతిని పూజించాలని అన్నారు.54 అడుగులతో తెలంగాణలో అతిపెద్ద మట్టి గణపతి నిర్మిస్తు ఆదర్శంగా నిలుస్తున్న రవితేజ యూత్ సొసైటీని అభినదించారు.బ్రిటిష్ పరిపాలనలో భారతీయులలో జాతీయ స్ఫూర్తిని పెంపొందించే ఉద్దేశంతో మొదలైన గణేష్ నవరాత్రులు నేడు హిందువులు జరుపుకునే పండుగలలో అతి పెద్ద పండుగగా చిన్న, పెద్ద అందరూ కలిసి జరుపుకోవడం హిందూ ధర్మానికి నిదర్శనం. గణేష్ నవరాత్రి ఉత్సవాలను హిందువులు ఉత్సాహంగా నియమ,నిష్టలతో జరుపుకోవాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండపాల కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దాదన్న గారి విట్టల్ రావు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, రవితేజ యూత్ సొసైటీ అధ్యక్షులు నీలగిరి రాజు, కన్వీనర్ కిరణ్,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, మాయావర్ సాయిరాం, ఆనంద్,పవన్,పల్నాటి కార్తీక్, బాబీ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పోచారం ప్రాజెక్టు నీటి విడుదల

**సూర్య నాగిరెడ్డిపేట్**

ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో పంటల సాగు కోసం పోచారం ప్రాజెక్టు నీటిని అధికారులు బుధవారం విడుదల చేశారు. జిల్లా నీటిపారుదల శాఖ ఎస్సీ మల్లేష్, డీఈఈ వెంకటేశ్వర్లు,ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి ఎల్లారెడ్డి ఏఎంసీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి,లు ఆయకట్టు రైతులతో, నాయకులతో కలిసి ప్రధాన కాలువ ద్వారా పోచారం ప్రాజెక్టు నీటిని విడుదల చేశారు. పోచారం ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 20.5 అడుగులు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 17 అడుగుల నీరు నిలువ ఉంది. ప్రాజెక్టు ప్రదాన కాల్వ గేట్ల వద్ద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అధికారులు నీటిని విడుదల చేశారు. ప్రధాన కాలువ ద్వారా 150 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు వద్ద జిల్లా నీటిపారుదల శాఖ ఎస్సీ మల్లేష్. మాట్లాడుతూ..ప్రాజెక్టు పరిధిలోని నాగిరెడ్డిపేట ,ఎల్లారెడ్డి మండలాలకు చెందిన 10,500 ఎకరాల ఆయకట్టు సాగుభూములకు ప్రస్తుత ఖరీఫ్ లో పోచారం ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 17 అడుగుల నీరు నిలువ ఉందని ఆయన తెలిపారు.ప్రస్తుత ఖరీఫ్ పంటల సాగుకు ప్రాజెక్టు లో ఉన్న నీరు సరిపోతుందన్నారు. రైతులు నీటిని పొదుపుగా వాడు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాఎస్సీ మల్లేష్, డీఈఈ వెంకటేశ్వర్లు,ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి, స్థానిక తహసిల్దార్ శ్రీనివాసరావు,ఆర్ ఐ మొహమ్మద్, ఎల్లారెడ్డి ఏఎంసీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, నాయకులు రాంచంద్రా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డివిటి కృష్ణయ్య, ఇమాం , లక్ష్మణ్ ఠాగుర్, సుధాకర్, శ్రీరామ్ గౌడ్, సురేందర్ గౌడ్, ఆయకట్టు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన ఇద్దరికీ జైలు శిక్షా 16 మందికి జరిమానా

**సూర్య ఇందూర్**



మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 18 మందికి ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశానుసారం ఇన్స్పెక్టర్ పి.ప్రసాద్ బుధవారం కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్ జాన్ ఎదుట హాజరుపరచగా 16మందికి 25500 /-రూ జరిమానా విధించి,1 బానోత్ అశోక్ కుమార్ తండ్రి హరిలాల్ నివాసము జీకే.తాండ, 2 పిట్లేవాడు శివాజీ తండ్రి పండరి గౌతమ్ నగర్ అను వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్షవిదించారు.

## సాధారణ వర్షంతో రైతులకు ఊరట

**సూర్య- నవీపేట్**

మండలంలో బుధవారం మధ్యాహ్నం కురిసిన సాధారణ వర్షంతో రైతులు కాస్త ఊరట చెందారు. చాలా రోజులుగా వర్షాలు లేక, వేసవి కాలాన్ని తలపిస్తూ ఎండలు మండుతూ, పంటలు ఎండు ముఖం పడుతున్న సమయాన ఈ వర్షం రైతులకు కొంత ఊరటనిచ్చింది



# 3 రోజుల బాబుకు వెల్నెస్ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

**- లాపరోటమీ విత్ కోలాస్టమి(స్టోమా) విజయవంతం -శస్త్ర చికిత్స వివరాలు వెల్లడించిన వెల్నెస్ ఆసుపత్రి వైద్యులు**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:** మూడు రోజుల బాబుకు వెల్నెస్ ఆసుపత్రిలో అరుదైన కోలస్టమి లాపరోటమీ శస్త్ర చికిత్స ను విజయవంతంగా పూర్తి చేసినట్లు ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దేవేందర్ వివరించారు. ఈ మేరకు బుధవారం నగరంలోని వెల్నెస్ ఆసుపత్రి ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్నెస్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దేవేందర్ మాట్లాడుతూ.. మెట్పల్లి, ఇబ్రహీంపట్నం కు చెందిన గంగా ప్రవళిక జులై 25 వ తేదీ డెలివరీ అయి జులై 28వ తేదీ వెల్నెస్ ఆసుపత్రికి పుట్టినప్పటి నుండి మోషన్ రాకపోవడం తో వచ్చారన్నారు. బాబుకు అన్ని రకాల పరీక్షలు చేశాక ఇంత స్టైనల్ అబ్స్ట్రక్షన్ చిన్న పేగులో దూరడంతో కడుపులో నొప్పితో పాటు యూరిన్, స్టోల్ సమస్య ఏర్పడుతుందన్నారు.లాపరోటమీ అనేది ఉదర అవయవాలను యాక్సెస్ చేయడానికి ఉదరంలోకి కోత పెట్టడం, అయితే కొలోస్టమీ అనేది మలం బయటకు వెళ్లడానికి పెద్దప్రేగులో ఓపెనింగ్ (స్టోమా)ను సృష్టించే శస్త్రచికిత్సా విధానం . లాపరోటమీ అనేది ఒక సాధారణ శస్త్రచికిత్సా విధానం, అయితే కొలోస్టమీ అనేది ఒక నిర్దిష్ట రకమైన స్టోమా శస్త్రచికిత్స విజయవంతంగా వెల్లాస్ ఆసుపత్రి వైద్య బృందంతో




నిర్వహించినట్లు తెలిపారు. 29వ తేదీ ఉదయం ఆపరేషన్ జరిగిన సమయం నుండి 24 గంటల అబ్జర్వేషన్లో పెట్టి, అందులో ఒక గంట వెంటిలేటర్ పై అన్ని రకాల చికిత్సను విజయవంతంగా పూర్తి చేసినట్లు వైద్యులు తెలిపారు.వెన్నెల ఆస్పత్రి వైస్ ప్రెసిడెంట్ బోదు అశోక్ మాట్లాడుతూ.. జులై 28వ తేదీన బేబీ ఆఫ్ గంగా ప్రవళిక వాళ్లకి చాలా త్వరగా తమ వైద్యులు వాళ్లకు సరైన టైంలో రెస్పాండ్ అయ్యి సర్జరీ చేయడం జరిగింది. ఎమర్జెన్సీ సర్జరీ చాలా తక్కువ ఖర్చుతో అంతర్జాతీయ ప్రమాణాలతో మేము వైద్యం అందించే లక్ష్యంగానే నిజాంబాద్లో వెల్నెస్ హాస్పిటల్ స్థాపించడం జరిగింది. ఎవ్వరైనా సరే నిజాంబాద్ ప్రజలు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు వెన్నెల ఆసుపత్రిలో సేవలను వినియోగించుకోవాలని కోరారు. తమ హాస్పిటల్ డాక్టర్స్ వైద్యులు 24/7 అందుబాటులో ఉంటారన్నారు. ఒకవేళ రాత్రి సమయంలో వచ్చిన వైద్యం అందించడానికి ముందుంటామని తెలిపారు. అతి తక్కువ ఖర్చుతోనే హైదరాబాద్ వెళ్లకుండా నిజామాబాదులోనే వైద్యం అందించేందుకు వెల్నెస్ ఆసుపత్రి వైద్యులు అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అనస్తేషియా వైద్యురాలు శృతి శైని, బేబీ ఆఫ్ గంగ ప్రవళిక కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.బేబీ ఆఫ్ గంగా ప్రవళిక విలేకరులతో మాట్లాడుతూ... పసరు వామిటింగ్ కంటిన్యూగా చేస్తూ, పుట్టినా నుండి మోషన్ రావడంలేదని సరైన సమయంలో వెళ్లి ఆసుపత్రికి రావడం జరిగిందని తక్షణమే స్పందించిన వైద్యులు తమ బాబుకు చికిత్స అందించి కాపాడారాని ఆసుపత్రి వైద్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. హైదరాబాద్ వెళ్లకుండా నిజామాబాదులోనే వెళ్లిన శాసుపత్రిలో తక్కువ ఖర్చుతో తమ బాబును కాపాడి అప్పగించారని సంతోషించారు. ఆపరేషన్ హెడ్ హరికృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. నిజామాబాద్ చుట్టుపక్కల చాలామంది పేద ప్రజలు ఉంటారని వారి కోసం నిజామాబాద్ లో తక్కువ ఖర్చులతో నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జిల్లా అటవీ కార్యాలయం వద్ద - భైరపూర్ గ్రామస్థులు ఆందోళన

**సూర్య మోపాల్**



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఫారెస్ట్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. మోపాల్ మండలంలోని భైరపూర్ గ్రామానికి చెందిన గ్రామస్థులు భారీగా తరలి వచ్చారు.కార్యాలయం ప్రధాన గేటు వద్ద ఆందోళన చేపట్టారు. అటవీ శాఖ స్థలంలో మక్క పంట వేయడాన్ని వ్యతిరేకస్తూ అటవీ శాఖ అధికారులు మంగళవారం భైరపూర్ గ్రామానికి వెళ్లారు. అక్కడ ప్రకాష్ కు చెందిన మక్క చేనుపై గడ్డి మందు చల్లారు. దీంతో తీవ్రమణస్థాపనికి గురైన రైతు ప్రకాష్ అక్కడే ఉన్న గడ్డి మందు చేవించి ఆత్మహత్యనికి ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించాడు. దీంతో అతని పరిస్థితి విషమంగా మారడంతో జిల్లా కేంద్రములోని ప్రయివేట్అస్పత్రికి చికిత్స నిమిత్తము తరలించారు. దీనికి కారణమైన అటవీశాఖ అధికారుల తీరును నిరసిస్తూ భైరపూర్ గ్రామానికి చెందిన గ్రామస్థులు భారీగా జిల్లా కేంద్రానికి తరలివచ్చారు. వర్ని రోడ్డు లోని అటవీ శాఖ అధికారి కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. కార్యాలయంలోనికి వెళ్లేందుకు ప్రయత్నించడంలోఅక్కడే బందో బస్త నిర్వహిస్తున్న పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ప్రకాష్ ఆత్మహత్యయత్నానికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేసారు.

## తెలంగాణ తొలి స్వాప్నికుడు జయశంకర్

**సూర్య ఇందూర్:**



నిజామాబాద్ నగరంలోని గిరి రాజ్ ప్రభుత్వ కళాశాల తెలు గుశాఖ ఆధ్వర్య ంలో బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రో. జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.రామ్ మోహన్ రెడ్డి జయశంకర్ చిత్రపటానికి పుష్పమాలతో సత్కరించి, "తెలంగాణ తొలి స్వాప్నికుడు జయశంకర్"అని, వారి కల, సిద్ధాంతంతోనే "తెలంగాణ రాష్ట్రం సాకార మైందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. రంగరత్నం, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. నహేద బేగం, పరీక్షల నియంత్రణాధికారి భరత్ రాజ్, పి.ఆర్.ఓ. డా.దండు స్వామి, ఏ.ఓ.రామ్ కిషన్, సూపరిం డెంట్ ఉదయ భాస్కర్, అధ్యాపకులు రాహుల్, సుభాషి ణిదేవి, డా.శ్రీనివాస్, డా.శమంత,రాధిక, కే.గంగాధర్,అర్చన, తెలుగు శాఖ అధ్యక్షులు, ఎన్సిసి అధికారి డా. ఎం. రామస్వామి, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి,సుష్మ స్వరాజ్ వర్ధంతి

**సూర్య,లింగంపేట్**




తెలంగాణ మలిదశ ఉద్యమ రూపకర్త ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్ జయంతిని, తెలంగాణ చిన్నమ్మ పద్మభూషణ్ అవార్డు గ్రహీత బిజెపి కేంద్ర మంత్రి సుష్మ స్వరాజ్ వర్ధంతిని లింగంపేట్ బిజెపి మండల పార్టీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్ తెలిపారు.బుధవారం లింగంపేట్ మండలం కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో వారి చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో పార్లమెంట్లో తెలంగాణ బిల్లు కోసం మాట్లాడినటువంటి ఏకైక మహిళా విదేశాంగ శాఖ మంత్రి సుష్మా స్వరాజ్ అని అన్నారు.అదేవిధంగా జయశంకర్ సార్ మలిదశ ఉద్యమ కారుడు తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన గొప్ప వ్యక్తి ఆచార్య జయ శంకర్ అని కొనియాడారు.వారి మరణం తెలంగాణకు తీరని లోటు అన్నా రు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జక్సాని దత్తు రాములు, జిల్లా కౌన్సిలింగ్ నెంబర్ వడ్ల రామచందర్ చారి,ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు ఆంధ్యాల ఉదేశ్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రాజరాం బాలయ్య ,మండల బిజెపి నాయకులు పెద్ది శివన్న గారి నవీన్ కుమార్, మండల కోశాధికారి చేపూరి వంశీ,భూత్ అధ్యక్షుడు తల్వార్ సాయిలు, బిజెపి నాయకులు బొల్లు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువత ప్రొఫెసర్ జయశంకర్ ను ఆదర్శంగా తీసుకోవాలి

**సూర్య- బిక్కనూర్**



నేటి యువత తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ను ఆదర్శంగా తీసుకోవాలని, మండల బీసీ వెల్ఫేర్ అధికారిని సునీత చెప్పారు. బుధవారం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక బీసీ బాలుర వసతి గృహంలో జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బీసీ వెల్ఫేర్ అధికారిని సునీత మాట్లాడుతూ రాష్ట్ర సాధనకు ప్రొఫెసర్ జయశంకర్ చేసిన కృషి మరువలేనిదని, ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ బాలుర వసతి గృహ సిబ్బంది పీరయ్య, రాజమణి వసతి గృహ విద్యార్థులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో TGEJAC చైర్మన్ మరియు టీఎన్జీవోస్ రాష్ట్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ జన్మదిన ఉత్సవాలు బుధవారం రోజున తెలంగాణ ఉద్యోగుల రాష్ట్ర TGEJAC చైర్మన్ టీఎన్జీవోస్ రాష్ట్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ పుట్టినరోజును పురస్కరించుకొని టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు నరాల వెంకటరెడ్డి అధ్యక్షతన కామారెడ్డి కేంద్రంలోని స్థానిక షెడ్యూలు కులాల బాలుర వసతి గృహంలో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి తెలంగాణ ఉద్యోగుల రాష్ట్ర TGEJAC చైర్మన్ టీఎన్జీవోస్ రాష్ట్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగి నది.ఇట్టి కార్యక్రమంలో.జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి.జిల్లా కార్య దర్శి ఎమ్. నాగరాజు. జిల్లా కోశాధికారి ఎమ్. దేవరాజు.ఉపాధ్యక్షులు లక్ష్మణ్, రాజ్య లక్ష్మి, ఎంసీ పోచయ్య మరియు వెంకటేష్ .సంయుక్త కార్య దర్శులు అబ్దుల్ ఖాదిర్ మరియు రాజమణి.కల్చరల్ సెక్రటరీ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని వినతి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలో దోమల తీవ్రత ఎక్కువ ఉన్నందున నివారణ చర్యలు చేపట్టాలని కోరుతూ బుధవారం ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డికి ఆర్టిఐ ప్రతినిధి రవీందర్ వినతి పత్రం సమర్పించారు. ప్రస్తుతం వర్షాకాలం సందర్భంగా పట్టణంలో మురికి కాల్వల శుభ్రం లేకపోవడంతో దోమలు వృద్ధి చెంది ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని, ప్రమాదకరమైన డెంగ్యూ మలేరియా వ్యాధితో బాధపడుతున్నారని, వెంటనే దోమల నివారణ పాగింగ్ కార్యక్రమాన్ని చేపట్టాలని వినతి పత్రంలో పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు కర్నాల శ్రీనివాస్, రాజా శేఖర్ తదితరులు ఉన్నారు

## విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**సూర్య- బిక్కనూర్**



విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని మండల వైద్యాధికారి హేమీమా చెప్పారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక బీసీ బాలుర వసతి గృహంలో విద్యా ర్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. జ్వర లక్షణాలు ఉన్న వారికి రక్త పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెంద కుండా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, చేతులు శుభ్రంగా కడుక్కొని భోజనం చేయాలని, పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకో వాలని వివరించారు. ఏదైనా సమస్య వస్తే స్థానిక ఆరోగ్య సిబ్బందిని సంప్రదిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారిని సునీత, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఏఎన్ఎం శ్యామల, ఆశా కార్యకర్త లు రేణుక, వనజ, సంతోషి, సుకన్య, గీత, లావణ్య, వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**సూర్య రెంజల్**



ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాల్లోకి వెళితే రెంజల్ మండలంలోని నీలా శివారులో గల మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో హంగార్గ శివారు వాగు నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకోని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్ మరియు యజమానిపై కేసు నమోదు చేసి, తదుపరి విచారణ కొరకు మైన్స్ మరియు మినరల్స్ అధికారులకు అప్పగించనున్న ట్లు ఎస్సై పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో జిల్లా మొదటి స్థానం

## - రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండి గౌతమ్

**సూర్య- బిక్కనూర్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతిలో జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందని, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండి విపి గౌతమ్ చెప్పారు. బుధవారం మండలంలోని బస్వాపూర్, బిక్కనూర్ తో పాటు దోమకొండ మండలంలోని గొట్టుముక్కుల గ్రామాలలో ఆయన పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, మండల అధికారులను అభినందించారు. మొదటగా మండలంలోని బస్వాపూర్ గ్రామంలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ నిర్మాణాలలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిర్మించిన



ఇందిరమ్మ మోడల్ హౌస్ ను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు, ఇండ్లు నిర్మాణ పనులు చేస్తున్న మేస్త్రీలకు మోడల్ ఇంటిని చూపించాలని, మండలంలో భూములు దృఢంగా ఉన్నందున, పిల్లర్లు అవసరం లేకుండా లబ్ధిదారులకు ఖర్చు తక్కువ అయ్యే విధంగా నిర్మాణం చేపట్టవచ్చని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక కొరత రాకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని, ప్రతి వారం ఇందిరమ్మ లబ్ధిదారులకు డబ్బులు ఖాతాలో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేసే మేస్త్రీలకు, కూలీలకు లబ్ధిదారుల వద్ద డబ్బులు ఎక్కువ తీసుకోకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ నిరంతర ప్రక్రియ అని, ఇండ్ల నిర్మాణంలో జిల్లా మొదటి స్థానంలో నిలిచేందుకు సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి విజయ్ పాల్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టిపిసిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, ఎమ్మార్వో సునీత, బస్వాపూర్ పంచాయతీ కార్యదర్శి దయాకర్ రెడ్డి, బిక్కనూర్ పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్ అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

**సూర్య వేల్పూర్**



మండలంలోని రామన్నపేట ఉన్నత పాఠశాలలో పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మోర్తాడ్ ఎస్సై రాము పిల్లలకు తగు సూచనలు ఇస్తూ విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలిపారు సెల్ఫోన్లకు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులకు కూడా సైబర్ నేరాలపై అవగాహన కల్పించి వారికి అర్థమయ్యేలా తెలియపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివాజీ, ఎంపీఓ సాయిలు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## వేల్పూర్ లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ 92వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తెలంగాణ కోసం జయశంకర్ సార్ చేసిన సేవలను కొనియాడారు రాష్ట్రంలోనే తెలంగాణ పట్ల అత్యంత శ్రద్ధ వహించి తెలంగాణ పోరాటపటమను చాటిన గొప్ప వ్యక్తి అని అన్నారు తదనంతరం జయ శంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శ్రీపాద శ్రీధర్, ఉపా ధ్యక్షులు అంబిడి శ్రీనివాస్, సెక్రెటరీ గజ్జల శ్యామ్, క్యాషియర్ అమృతాల నరసింహ చారి, ఉప క్యాషియర్ వేల్పుల అన్వేష్, కార్యవర్గ సభ్యులు అమృత ల లింబాద్రి ,అమరవాజ్ విట్టల్, మాందాజ్ దయాకర్, జమలగిరి రాజేందర్ ,గజ్జల రాజు, అంబిడి రమేష్ ,వేల్పుల ప్రసాద్, పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలం పోల్కంపేట్ గ్రామంలోని పంచాయతీ కార్యాలయ ఆవరణలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా జరుపుకున్నట్లు పంచాయతీ కార్యదర్శి అశ్వక్ తెలిపారు.ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కోఆర్డినేషన్ కమిటీ మెంబర్ మణిగిరి నాగరాజు,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అజయ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ వంశి కుమార్,తలారి అభిషేక్ గ్రామస్తులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## హౌసింగ్ ఎండి ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండి విపి గౌతమ్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ లను కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డిలు ఘనంగా సన్మానించారు. బుధవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించేందుకు మండలంలోని బస్వాపూర్, బిక్కనూర్ గ్రామాలలో పర్యటించి నిర్మాణ పనులను పరిశీలించేందుకు వచ్చిన సందర్భంగా వారిని శాల్వా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా టిపిసిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జిల్లా మొదటి స్థానంలో ఉండడం అభినందనీయమని, అధికారులతో పాటు స్థానిక పార్టీ నాయకులు అన్ని విధాలుగా సహకరించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బల్యాల సుదర్శన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, పార్టీ పట్టణ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి, తాటిపాముల లింబాద్రి పార్టీ నాయకులు ఉన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

**సూర్య రెంజల్**



తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకను తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. బుధవారం తహసిల్దార్ ఆసియా ఫాతిమా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ ఎన్నో పోరాటాలు, ఉద్యమాలను చేపట్టారని, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జూనియర్ అసిస్టెంట్లు మన్సూర్, గౌతమ్, అభిషేక్, అరుణ్, కంప్యూటర్ ఆపరేటర్ రజని, శంకర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యూరియా మరియు ఎరువులను రైతులకు అందుబాటులో ఉండే విధంగా చూడాలి

### - జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్

**సూర్య రెంజల్**



మండలంలోని రైతులకు యూరియా కొరత మరియు ఎరువుల కొరత లేకుండా చర్యలు చేపట్టా లని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ సూచించారు. బుధవారం రెంజల్ మండలంలోని సాటపూర్, నీలా సొసైటీల ఆధ్వర్యంలో కొనసాగు తున్నటు వంటి ఎరువుల గోడౌన్లను మరియు ఎరువులకు సంబం ధించిన స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ... రైతులకు ఇబ్బందులు కలగ కుండా యూరియా కొరత మరియు ఇతర ఎరువుల కొరత లేకుండా చర్యలు చేపట్టాలని, ఎప్పటికప్పుడు కొను గోలు చేస్తూ స్టాక్ రిజిస్టర్లను మెయింటెనెన్స్ చేయాలని సూచించారు. ప్రైవే టు మరియు ప్రభుత్వ గోదాంల వద్ద ప్రైస్ సంబంధించిన ధర పట్టికను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆయన వెంట మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ధి రామే శ్వర్, కార్యదర్శి రాందాస్ సిబ్బంది ఉన్నారు.

## యూరియా అందుబాటులో ఉంచాలి

**సూర్య- నవీపేట్**



ఖరీఫ్ సీజన్ కు సరిపడా యూరియాను రైతులకు అందుబాటులో ఉంచాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పల్లపు వెంకటేష్ అన్నారు. మండలంలో గల ధర్మారం గ్రామంలో త్పలంగాణ రైతు సంఘం జనరల్ బాడీ సమావేశం ఒడ్డెన్న అధ్యక్షతన బుధవారం నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన వెంకటేష్ మాట్లాడుతూ. యూరియా కొరత సృష్టించకుండా ఖరీఫ్ పంటకు సరిపడా అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించకు ండా ఆరకొర బోనస్ ఇచ్చి మభ్య పెట్టొద్దని అన్నారు. రైతుబంధు, రుణ మాఫీ చిన్న, సన్నకారు రైతులకు కాకుండా భూస్వాములకే అందజేశారని, 500 బోనస్ ను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిర్పా లింగం, మండల కార్యదర్శి దేవేందర్ సింగ్, సాయిలతోపాటు రైతులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని వృద్ధురాలి ఆత్మహత్య

**సూర్య రెంజల్**

జీవితంపై విరక్తి చెంది ఓ వృద్ధురాలు ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాల్లోకి వెళితే రెంజల్ మండలంలోని దూపల్లి గ్రామానికి చెందిన పోతరాజు చిన్న గంగామణి (57) వృద్ధురాలు ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిందని ఎస్సై తెలిపారు. వృద్ధురాలు ఒంటరిగా నివసిస్తూ ఉంటుందన్నారు. ఇంట్లో నుండి దుర్వాసన రావడంతో కూతురు దేవ గంగామణి వెళ్లి చూడగా దూలానికి చీరతో ఉరివేసుకొని ఉందని, గత ఐదు సంవత్సరాలుగా కడుపునొప్పిని భరించలేక, జీవితంపై విరక్తి చెంది ఈ నెల మూడవ తేదీన తన ఇంట్లోనే ఉరి వేసుకోని ఉందని, కూతురు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

### - ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి

**సూర్య నాగిరెడ్డిపేట్,**



మండలంలోని అన్ని గ్రామాల్లో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని ఎల్లారెడ్డి ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గోలి లింగాల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డుల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో పార్థసింహారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఇందుకోసం గ్రామాల్లో పంచాయతీ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామ పారిశుధ్యం పనితీరుపై పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధి కోసం పంచాయతీ కార్యదర్శి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, తాసిల్దార్ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, గ్రామ నాయకులు సురేందర్ గౌడ్, మోహన్ రెడ్డి, అశోక్ గౌడ్, కుమార్, మహేష్, రామస్వామి, సాయిలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ పేరుమీద మొక్క నాటుదాం

**సూర్య నసురుల్లాబాద్.**



బాన్సువాడ నియోజకవర్గం, నసురుల్లబాద్ మండలంలో మేరా యువ భారత్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ & మానిటరింగ్ కమిటీ మెంబర్ సునీల్ రాథోడ్ నసురుల్లబాద్.మండల కేంద్రంలోని గిరిజన బాలుర గురుకుల విద్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , దుర్కి గ్రామంలోని బాలికల గిరిజన గురుకుల పాఠశాలలలో అమ్మ పేరుమీద మొక్క నాటుదాం కార్యక్రమాన్ని విద్యార్థులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ లాగ మొక్కలను చూసుకుంటే అవి తరువాత మనకు ఆక్సిజన్ ను, చల్లని వాతావరణాన్ని, అధిక వర్షపాతాన్ని, ప్రసాదిస్తాయని, ప్రతి ఒక్కరూ మొక్కలనునాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నసురుల్లబాద్ మండల విద్యాశాఖాధికారి చందర్ నాయక్, గురుకుల వైస్ ప్రిన్సిపాల్ రాహుల్, గిరిజన గురుకుల ప్రిన్సిపాల్ శ్యామల దేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు అవగాహన

**- ఆర్కే డిగ్రీ కాలేజ్ అధినేత డాక్టర్ కే జైపాల్ రెడ్డి**

**సూర్య కామారెడ్డి**

సైబర్ క్రైమ్ దినోత్సవం సందర్భంగా బుధవారం రోజున సైబర్ జాగ్రత దివస్ సందర్భంగా SRK జూనియర్ కళాశాల, కామారెడ్డిలో సైబర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాము. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీ నిర్వహించబడింది.వారు చురుకుగా పాల్గొన్నారు. అలాగే వారు సైబర్ అవగాహనపై డ్రాయింగులు, కోట్‌లు, పోస్టర్లు తయారుచేసి నోటీస్ బోర్డుపై ప్రదర్శించారు. క్విజ్ మరియు ఇతర కార్యక్రమాలలో మంచి ప్రదర్శన చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించాము. కార్యక్రమానికి




**హాజరైన అధికారులు:**
1. నోడల్ ఆఫీసర్, D4C కామారెడ్డి
2. కాలేజ్ కరస్పాండెంట్, ప్రిన్సిపల్ మరియు సిబ్బంది. 3. D4C సిబ్బంది

**చర్చించిన అంశాలు:**
1. బిజినెస్ & ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్ – పార్ట్ టైం జాబ్ స్కామ్స్. 2. ఐడెంటిటీ థెఫ్ట్ – క్రెడిట్ కార్డ్ దుర్వినియోగం. 3. లోన్ మోసాలు – ఫేక్ లోన్ యాప్స్ & ఫైనాన్షియల్ ట్రాప్స్. 4. అడ్వర్టైజ్‌మెంట్ ఫ్రాడ్ – ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసిన వస్తువులు/సేవలు లభించకపోవడం. 5. ఆన్‌లైన్ భద్రత సూచనలు – డిజిటల్ ప్రపంచంలో జాగ్రత్తలు తీసుకోవడం పలు అంశాలపై చర్చించడం జరిగింది . ఈ సమావేశంలో కళాశాల సిబ్బందితోపాటు ఇతర ప్రైవేట్ సిబ్బంది కూడా పాల్గొని పర్యవేక్షించారు.

# నిస్వార్థ సేవకు ప్రతీక డాక్టర్ గంగాధర్

**- ఫిజియోథెరపీలో ఓ అభిమన్యుడు**

**సూర్య బాన్సువాడ**

ఈ కాలంలో లాభాల కోసమే పరుగులు తీసే మనుషుల మధ్య, సేవే లక్ష్యంగా జీవించే అరుదైన వ్యక్తుల్లో డాక్టర్ పోతురాజు గంగాధర్ ఒక్కరు. ఫిజియోథెరపిస్ట్ గానే కాకుండా, నిస్వార్థ సేవా కారకుడిగా సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. బాన్సువాడ పట్టణంలోని బాన్సువాడ, బోధన్ ప్రధాన రహదారిపై శ్రీ సాయిచంద్ర ఫిజియోథెరపి, రీహబ్ సెంటర్ ను 2018లో ప్రారంభించారు. మొదట ఆరుగురు రోగులతో చిన్న స్థాయిలో ప్రారంభమైన ఫిజియోథెరపీ కేంద్రం నేడు 50 మందికిపైగా రోగులకు వైద్య సేవలు అందించే స్థాయికి తీసుకెళ్లారు. వందలాది మంది బాధితులకు జీవితం పట్ల నమ్మకం కలిగించిన గంగాధర్, వారు ఆరోగ్యంగా జీవించేందుకు కృషి చేస్తున్నారు. బాన్సువాడ భవిత సెంటర్లో ప్రతివారం ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారు. గంగాధర్ నిర్వహిస్తున్న కేంద్రంలో పది మంది ఉపాధి పొందుతున్నారు. కేంద్రానికి రాలేని పరిస్థితుల్లో ఉన్న రోగుల ఇళ్లకు స్వయంగా వెళ్లి చికిత్సలు అందిస్తున్న ఆయన సేవాస్పృహ ప్రశంసనీయం. పక్షవాతం, అవయవ వికలాంగత, ఆపరేషన్ అనంతరం పునరదివాస చికిత్సలు, కాళ్లు, చేతులు విరిగిన, మూతి వంకర సమస్యలు, పుట్టుకతో అంగవైకల్యం, వయసు పైబడడంతో వచ్చే సమస్యలను కూడా తనదైన శైలిలో పరిష్కరిస్తున్నారు. ఇలా పలు సమస్యలకు నిపుణుల స్థాయిలో ఆయన ఫిజియోథెరపీ అందిస్తున్నారు. సేవలో స్వార్థం ఉండకూడదనే తత్వాన్ని గంగాధర్ జీవితంగా మలుచుకున్నారు. నిరుపేదలకు నామమాత్రపు ఫీజుతో వైద్య సేవలు అందిస్తూ, మానవతా విలువలకు నిలువెత్తు ఉదాహరణగా నిలుస్తున్నారు. ఆయన సేవా దృక్పథం చూసిన




పలువురు ఆయనను ప్రశంసిస్తూ మరింత ప్రోత్సహిస్తున్నారు. బాన్సువాడ మండలం హనుమాజీపేట గ్రామంలో సాధారణ మధ్య తరగతి కుటుంబంలో సాయిబాబా, చంద్రవ్వలకు జన్మించారు. గంగాధర్ శ్రమ, నిబద్ధతతో అంచలంచెలుగా ఎదిగి నేటి నూతన భారత సమాజానికి మార్గదర్శకంగా నిలిచారు. వ్యక్తిగత ప్రయోజనాల కన్నా సమాజ ప్రయోజనమే ముఖ్యమనే మానవతా విలువలు ఆయన పనితీరులో ప్రతిఫలిస్తున్నాయి. నేటి కాలంలో ఇలాంటి వ్యక్తులు అరుదు. గంగాధర్ లాంటి వ్యక్తులు సమాజానికి దిక్సూచి.

# బోధన్ మునిసిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ సస్పెన్షన్

**సూర్య బోధన్**



ఆదిలాబాద్ మున్సిపాలిటీలో మాజీ రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహించిన సమయంలో విధినిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారన్న ఆరోపణలపై ప్రస్తుత బోధన్ మున్సిపల్ కమిషనర్ జాధవ్ కృష్ణను సస్పెండ్ చేస్తూ తెలంగాణ మున్సిపల్ పరిపాలన కమిషనర్, డైరెక్టర్ డా. శ్రీదేవి ఉత్తర్వులు జారీ చేశారు.అధికార నివేదిక ప్రకారం, జాధవ్ కృష్ణ భుక్తాపూర్ ప్రాంతంలోని మున్సిపల్ ఖాళీ భూములకు అనధికారికంగా డోర్ నంబర్లు కేటాయింపు. మావలాలో నిర్మాణం లేకపోయినా డోర్ నంబర్ జారీ. ఇందిరమ్మ కాలనీలో 50 అడుగుల రోడ్డుపై అక్రమ నిర్మాణానికి డోర్ నంబర్ కేటాయించి అనుమతి పొందేలా సూచనలు చేశారు. అదేవిధంగా సంబంధిత ఫైళ్లను కమిషనర్ లాగిన్ ద్వారా ఆమోదింపజేయాలని బలవంతంగా ప్రయత్నించారని ఈ చర్యలన్నీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ నివేదిక వెల్లడిరచింది. దాని ఆధారంగా జూల్కై 7న షోకాజ్ నోటీసు జారీ కాగా, జూల్కై 8న ఇచ్చిన జవాబు అసంతృప్తికరంగా ఉండటంతో, తెలంగాణ సివిల్ సర్వీసెస్ నియమావళి 1991లోని 8(1)(ఎ) నిబంధన ప్రకారం సస్పెన్షన్ అమలులోకి తీసుకొచ్చారు. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు సస్పెన్షన్ కొనసాగనుంది అని ఉత్తర్వుల ద్వారా కమిషనర్ తెలిపారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

**సూర్య, నాగిరెడ్డి పేట్,**



ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాసానీపల్లి పంచాయతీ కార్యదర్శి సుభాష్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మాసానీపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ పాత్ర ఎంతో ఉందన్నారు. ఆయన చేసిన త్యాగాలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఏటా ఆగస్టు 6న జయంతి వేడుకలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కారోబార్ నర్సింలు,సంగయ్య, పాల్గొన్నారు.

# వరి పంట పై ఆటవిశాఖ అధికారుల గడ్డి మందు పిచికారి

**- మనస్థాపంతో రైతు ఆత్మహత్యా**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



మెలోడీస్తన పంట పొలం పై అటవీ శాఖ అధికారులు గడ్డి మం దు పిచికారి చేయడ ంతో రైతు గడ్డి మందు తాగి రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గాంధారి మండల కేంద్రంలో చోటుచేసు కుంది. వివరాలలోకి వెళితే గాంధారి మండలంలోని సితాయిపల్లి గ్రామానికి చెందిన కుర్ర చిన్న మల్లయ్య 30 సంవత్సరాల నుండి నాలుగు ఎకరాల అటవీ భూమిలో కబ్జా లో ఉన్నాడని అందులో మొక్కజొన్న పంట వేశాడు. అయితే ఉదయం అటవీ శాఖ అధికారులు వచ్చి వరి పంటపై గడ్డి మందు పిచికారి చేయ డం జరిగింది. దీంతో వారి పంట పూర్తిగా నాశనం అయ్యిందని అటవి శాఖ అధికారులతో వాగ్వివాదం జరిగింది. అటవీ శాఖ అధికారులు చిన్న మల్లయ్య పై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా బాధితులు మల్లయ్య కూడా ఆటవిశాఖ అధికారులపై ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్కు వెళ్లడం జరిగింది. చిన్న మల్లెయ్యా మనస్తాపం చెంది గడ్డి మందు తాగి పోలీస్ స్టేషన్ కు రావడంతో పోలీసులు గమనించి ఆయనను చికిత్స నిమిత్తం స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించగా మెరుగైన వైద్యం నిమిత్తం కామారెడ్డి జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్నామని అన్నారు. వివరాలు తెలుసుకొని కేసు నమోదు చేస్తాం ఎఫ్ ర్ ఓ హేమ చందన. ఇదివరకే రెండు మూడు సార్లు చెప్పమని అయిన వినకుండా పంట వేయడం జరిగిందని చెప్పిన వినకపోవడంతో గడ్డి మందు పిచికారి చేస్తామని ముందస్తుగా తెలిపామని అన్నారు. అయితే ఫిర్యాదు చేయడా నికి పోలీస్ స్టేషన్ కి వెళ్ళామని , అక్కడికి వచ్చిన రైతు పురుగుమందు సేవించి ఉండడంతో పోలీసులు ఆస్పత్రికి తరలించరని ,పూర్తి వివరాలు తెలుసుకొని కేసు నమోదు చేసే అంశం గురించి తెలియజేస్తామని అన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**సూర్య- నవీపేట్**



తెలంగాణ సిద్ధాంతకర్త, స్వరాష్ట్ర భావజాల వ్యాప్తి కోసం జీవితాన్ని అర్పించిన ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్ 91వ జయంతి వేడుకలను మండల కేంద్రంలో గల ప్రభుత్వ మోడల్ పాఠశాలలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ. ఆర్థిక శాస్త్రంలో పీ హెచ్ డి పట్టా పొందు. ప్రిన్సిపాల్ గా, రిజిస్ట్రార్ గా పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయంలో వైస్ ఛాన్సలర్ వరకు పదవులు పొందినరని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ఎంతో కృషిచేసిన గొప్ప మేధావి జయశంకర్ అన్నారు. ఉద్యమంలో మేధావి వర్గాన్ని ప్రభావితం చేసి స్వరాష్ట్ర ఆవిర్భావానికి తన జీవితాంతం కృషి చేశారని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలంగాణ సిద్ధాంత కర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ కొత్తపెల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**సూర్య ఇందూర్**



ప్రొఫెసర్ కొత్తపెల్లి జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్థానిక కంటేశ్వర్ లో గల జయ శంకర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా స్టేట్ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు వడ్ల హన్మాండ్లు చారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకై నిరంతరం కృషి చేసిన మహనీయులు ప్రొఫెసర్ కొత్తపెల్లి జయశంకర్ అని, వారి ఆశయ సాధనను ఆదర్శంగా తీసుకోవాలనీ అన్నారు.తెలంగాణ రాష్ట్రంకు నీళ్ళు,నిధులు, నియామకాల్లో,మౌలిక సదుపాయాల కల్పనలో, సంక్షేమ కార్యక్రమాల్లో,అభివృద్ధిలో తీవ్ర అన్యాయం జరుగుతుందని,ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగితేనే,మన నీళ్ళు,నిధులు,నియామకాలు మనకు ధక్కుతాయన్న సంకల్పంతో విద్యార్థి దశనుండి తెలంగాణ రాష్ట్ర సాధనకై కృషి చేసిన మహనీయుడు అని కొనియాడాడు. తెలంగాణ రాష్ట్ర సాధనకై బాల్యదశ నుండి వృద్ధాప్యం వరకు నిరంతరం శ్రమించిన గొప్ప మహానుభావులు ప్రొఫెసర్ కొత్తపెల్లి జయశంకర్ అని,విశ్వబ్రాహ్మణ కులంలో జన్మించిన బీసీ ముద్దు బిడ్డ జయశంకర్ సార్,తెలంగాణకే,బీసీ కులానికే,విశ్వబ్రాహ్మణ జాతికే గర్వకారణం అన్నారు. జయంతి కార్యక్రమంలో స్టేట్ క్యాషియర్ తంగళ్ళపల్లి శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శి బంధన కంటి నరసింహులు, నరసింహ చారి,కట్ల సతీష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్యశాల ఎదుట రైతుల ధర్నా

**సూర్య పెద్ద కొడప్గల్**



పెద్దకొడపుగల్ మండల కేంద్రంలోని పశు వైద్యశాల ఎదుట బుధవారం పాడి రైతులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా పశుపోషకులు మాట్లాడుతూ పశువైద్యశాలకు మూగజీవాలను తీసుకొని వైద్యం కోసం ఎప్పుడు వచ్చిన డాక్టర్ అందుబాటులో ఉండడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. దా దాపు నెల రోజుల నుండి రోజు తిరుగుతున్న డాక్టర్ అందుబాటులో ఉం డడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పశువులు అనారోగ్యానికి గురయ్యాయని సమాచారం ఇచ్చిన స్పందించడం లేదని ప్రైవేట్ డాక్టర్లతో వైద్యం చేసుకుంటున్నామని దీంతో వేల రూపాయలు ఖర్చు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు, వర్షాకాలం అవడం వల్ల సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెంది పశువులు మరణించే అవకాశాలు ఉన్నాయని మా బాధ ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని వాపోయారు. అనంతరం తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మూగజీవాలను కాపాడాలని కోరుకుంటున్నారు.

# కుక్కల దాడిలో నలుగురికి తీవ్ర గాయాలు

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం లక్కోరా గ్రామంలో పిచ్చికుక్కలు కరవడంతో నలుగురు చిన్నారులకు తీవ్ర గాయాలయ్యాయి గ్రామంలోని కుక్కల సంఖ్య ఎక్కువ కావడంతో తీవ్ర ఇబ్బంది లేదా అవుతున్నాయని ప్రజలు వాపుతున్నారు. కుక్కలు కరిచిన బాధితులను నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఇకనైనా అధికారులు దృష్టి సారించి కుక్కల విడుదల నుండి కాపాడాలని కోరారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రగతి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంది

**- ఇది జిల్లాకే గర్వకారణం - హౌసింగ్ కార్పొరేషన్ కార్యదర్శి ఎండి వీపీ గౌతమ్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిలో రాష్ట్రస్థాయిలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపినందుకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మరియు జిల్లా అధికార యంత్రంగాన్ని అభినందించిన రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ సెక్రటరీ మరియు ఎండి వీపీ గౌతమ్.బుధవారం హౌసింగ్ కార్పొరేషన్ ఎండి వీపీ గౌతం బిక్నూర్ మండలం బస్వాపూర్ గ్రామంను హౌసింగ్ అధికారులతో మరియు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తో కలిసి జిల్లాలోని బిక్నూరు మండలకేంద్రంలో ఫిల్టర్ రూఫ్ టెక్నాలజీ ద్వారా నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ను మరియు నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను, దోమకొండ మండలంలోని గొట్టిముక్కల గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సందర్భంగా ఇసుక సరఫరా, బిల్లుల చెల్లింపు అంశాలపై లబ్ధిదారులతో మాట్లాడారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉచితంగా ఇసుక సరఫరా అయ్యేలా చూడాలని, దశలవారీగా నిర్మాణం జరిగిన కొద్దీ బిల్లులు వెంటనే లబ్ధిదారులకు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతి రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో ఉన్నదని, ఇందిరమ్మ లబ్ధిదారులచే ఇండ్ల నిర్మాణం ప్రారంభించడం, ఇండ్ల నిర్మాణాలకు ఇసుక, మొరం మరియు ఇతర మెటీరియల్, బిల్లుల చెల్లింపులలో ఎక్కడ సమస్య రాకుండా క్లస్టర్ వారిగా అధికారులను నియమించి అధికారులతో సమీక్షిస్తూ, క్షేత్రస్థాయిలలో పర్యటిస్తూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జిల్లాను రాష్ట్ర స్థాయిలో



మొదటి స్థానంలో నిలిపినందుకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కు మరియు ఇండ్ల నిర్మాణంలో పాలుపంచుకుంటున్న అన్ని స్థాయిల అధికారులకు అభినందనలు తెలిపారు. బిక్నూర్ మండల కేంద్రంలో ఫిల్టర్ రూఫ్ పద్ధతిలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ హౌసును చూడడం జరిగిందని, మామూలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కంటే ఈ పద్ధతిలో నిర్మించుకోవడం వలన నిర్మాణ వ్యయం తగ్గడమే కాకుండా ఇల్లు వేసవి కాలంలో చల్లగా మరియు శీతాకాలంలో వెచ్చగా ఉంటుందని లబ్ధిదారులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులను, మేస్త్రి లను తీసుకెళ్లి క్షేత్రస్థాయిలో చూపించాలన్నారు. ఇసుక అనేది ప్రభుత్వ ఆస్తి అని ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరు ఇసుక సరఫరా చేసిన అది చట్ట విరుద్ధం అని అలాంటి వారిపై నిగా పెట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. అదే సమయంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇలాంటి సమస్య ఇసుక రాకుండా హౌసింగ్ అధికారులు తాసిల్దార్ మరియు ఎంపీడీవోలతో సమన్వయం చేసుకొని ఉచితంగా ఇసుక టోకెన్లు అందించాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు మాత్రమే ఇసుక రవాణా కొరకు ట్రాక్టర్లకు, లేబర్స్ లబ్ధిదారులు చార్జీలు చెల్లించేలా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. తద్వారా ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఎక్కువ వారం లబ్ధిదారుల పైన పడకుండా ఉంటుందని అన్నారు. అదేవిధంగా ఏర్పాటు చేసిన మండల స్థాయి ధరల నియంత్రణ కమిటీ కంకర, రాడ్లు, సిమెంటు, ఇటుకలు సరఫరా అయ్యేలా చూడాలని, మేస్త్రీలు అధిక మొత్తంలో నిర్మాణ చార్జీలు తీసుకోకుండా చూడాలని అన్నారు. హౌసింగ్ ఇంజనీర్లు ప్రతిరోజు నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ గృహాలను సందర్శించి లబ్ధిదారులకు సూచనలు, సలహాలు ఇస్తూ నాణ్యతగా ఇల్లు నిర్మాణం జరిగేలా చూడాలన్నారు. వారం వారం లబ్ధిదారులకు బిల్లును చెల్లించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మట్టి గట్టిగా ఉంటుందని అన్ని ప్రాంతాలలో నిర్మాణానికి పిల్లర్స్ అవసరం లేవని అన్నారు. ప్లింత్ భీమ్ మాత్రమే వేసుకోవాలి తప్ప కాలమ్స్ మరియు పిల్లర్స్ వేసుకోవాలని లబ్ధిదారులపై ఒత్తిడి తీసుకురావద్దని సూచించారు.

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులుగా అనర్హులు ఎంపిక అయితే వారు ఏ స్థాయిలో ఇల్లు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం ఆపివేసి సంబంధిత అధికారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే పెండింగ్లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా అధికార యంత్రాంగం కృషి చేయాలని సూచించారుజిల్లా వ్యాప్తంగా12090 లక్ష్యంతో 11883 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా వాటిలో 5721 ఇండ్లకు ముగ్గు పోసి ప్రారంభించడం జరిగింది. ఇప్పటివరకు 2182 ఇండ్లు బేస్మెంట్ లెవల్ వరకు, 66 ఇండ్లు రూఫ్ లెవల్ వరకు నిర్మాణం పూర్తికాగా 1 ఇల్లు నిర్మాణం పూర్తయింది. 2111 ఇండ్లకు నిర్మాణ దశను బట్టి బిల్లులు చెల్లించడం జరిగింది. 431 మంది నిరుపేద లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం ప్రారంభించుకునేందుకు ఐకెపి మహిళా సంఘాల ద్వారా లింకేజీ రుణం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రెవెన్యూ విక్టర్, లోకల్ బాడీస్ చందర్ నాయక్, పిడి హౌసింగ్ విజయ్ పాల్ రెడ్డి, కామారెడ్డి ఆర్డీవో వీణ, హౌసింగ్ డిఇ సుభాష్, ఏఈలు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాధన కోసం నిస్వార్థంగా పోరాడిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్...!

**- తహసిల్దార్ ప్రేమ్ కుమార్**

**సూర్య ఎల్లారెడ్డి**



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిస్వార్థంగా పనిచేసిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని ఎల్లారెడ్డి తహసిల్దార్ ప్రేమ్ కుమార్ అన్నారు. బుధవారం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి తహసీల్దార్ ప్రేమ్ కుమార్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి మండలంలో ఈ జయంతి ఉత్సవాలు అధికారికంగా నిర్వహించబడ్డాయన్నారు. అనంతరం తహసిల్దార్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ కోసం నిస్వార్థంగా పోరాడిన మహానుభావులు. తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన ఆజన్మ బ్రహ్మచారి గా జీవించారు తెలంగాణ తొలి దశ ఉద్యమం లో క్రియా శిల పాత్ర పోషించారు , మలి దశ ఉద్యమం లో మార్గ నిర్దేశకుడిగా నిలిచారు, యువత ఆయన జీవితం నుంచి ప్రేరణ తీసుకోవాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి సంకేతంగా నిలిచిన ప్రముఖ విద్యావేత్త, తెలంగాణ ఉద్యమ పితామహుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గిర్ధవార్ శ్రీనివాస్, రెవిన్యూ సర్వేయర్ కరుణాకర్, సీనియర్ అసిస్టెంట్ వాణి, జూనియర్ అసిస్టెంట్ లు లావణ్య, మౌనిక, సరిత, కంప్యూటర్ ఆపరేటర్స్ సుమన్, మణిదీప్ రెడ్డి, శ్రీకాంత్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

**- బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ అనిల్ సెట్**

**సూర్య నిజాంసాగర్**



కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అర్థమయ్యేలా వివరించాలని బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ అనిల్ సెట్ అన్నారు. బుధవారం మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ తరఫున నిర్వహించిన బూత్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గత 11 సంవత్సరాలుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రతి గ్రామంలో బిజెపి పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి యాదయ్య, ఉపాధ్యక్షులు సతీష్ మాజీ సర్పంచ్ రాములు,మండల కిషన్ మోర్చా అధ్యక్షులు పందరి, మండల యువమోర్చా అధ్యక్షులు సంతోష్, కార్యదర్శి నాగరాజు, సీనియర్ నాయకులు రాంప్రసాద్, సాయిబాబా, బూత్ అధ్యక్షులు రవి గౌడ్, అశోక్, రాజశేఖర్, వెంకట రెడ్డి, గంగి రాజు, సాయిబాబా, పోచయ్య, పాల్గొన్నారు.

## తెలంగాణ మార్గదర్శి ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు, నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షకు ప్రతీక, తెలంగాణ ముద్దు బిడ్డ,, సైద్ధాంతిక పునాదిని ఏర్పరిచిన గొప్ప దార్శనికుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్. ఆయన జీవితం తెలంగాణకే స్ఫూర్తిదాయకం తెలంగాణ తొలి దశ మరియు మలిదశలో ఉద్యమంలో కీలకపాత్ర ప్రవహించిన ఆయనను తెలంగాణ జాతిపిత అనడంలో అతిశక్తి లేదని మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ తెలిపారు.ఏడున్నర దశాబ్దాల తన జీవితానుభవం, ఆరు దశాబ్దాల ఉద్యమ చైతన్యం నేర్పిన పాఠాలతో ఎలాంటి సమస్య వచ్చినా, దాన్ని తేలికగా పరిష్కరించే ఆలోచన గల మహా మనీషి జయశంకర్ సార్. తెలంగాణ ఆవశ్యత గురించి , పండితులతో పాటు పామరులకు కూడా అర్థమయ్యేలా సరళమైన, వ్యావహారిక భాషలో వేలాది సభల్లో, సమావేశాల్లో కోట్లాది మందికి అర్థమయ్యేటట్టు, పూసగుచ్చినట్టు చెప్పిన ఘనత ఆయనకే దక్కుతుంది, ఆయన ప్రతి మాట లు తూటాల లాగా ఉద్యమానికి ప్రేరణ కలిగించాయి . జయశంకర్ సార్ చూడడానికి సాదా సీదాగా కనిపించేవారు. ఇలాంటి మహనీయుని ఈరోజు స్మరించు కోవడం శుభప్రదం, విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరు కూడా ఆయన ఆశించిన సామాజిక తెలంగాణ సాధన వైపు అడుగులుద్దాం అని ఈ సందర్భంగా బట్టు రాజేశ్వర్ తెలిపారు, ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు ప్రశాంత్ కుమార్, విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




## ఐ టి ఐ ఏ టి సి సెంటర్లలో అడ్మిషన్ల కొరకు నేరుగా హాజరు కావచ్చు

**- జిల్లా కన్వీనర్ ప్రిన్సిపల్ ప్రేమ్ కుమార్**

**సూర్య కామారెడ్డి**

ఐ. టి. ఐ. / ఆడ్వా న్సడ్ టెక్నా లజీ సెం టర్, బిచ్కుంద, మరియు కామారెడ్డి జిల్లాలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు ఐ. టి. ఐ. / ఏ. టి. సి లలో వాక్ ఇన్ అడ్మిషన్ల ప్రారంభం. తేదీ: 06-08-2025 నుండి 28-08-2025 ప్రతిరోజూ ఉదయం 11:00 గం. ల నుండి మధ్యాహ్నం 01:00 వరకు మీ యొక్క ఒరిజినల్ పత్రాలతో ఆయా ఐ. టి. ఐ. / ఏ. టి. సి. కు హాజరు అయి సీటు పొందగలరు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉపాధి మరియు శిక్షణ శాఖా ఆధ్వర్యంలో బిచ్కుంద ఐ. టి. ఐ., / ఏ. టి. సి., తాడ్వాయి ఏ. టి. సి., ప్రభుత్వ ఐ. టి. ఐ., / ఏ. టి. సి. ఎల్లారెడ్డిలలో మరియు కామారెడ్డి జిల్లా యందు గల ఇతర ప్రైవేటు ఐ. టి. ఐ., లలో వివిధ కోర్సులలో వాక్ ఇన్ అడ్మిషన్లు ప్రారంభిచినట్లు జిల్లా కన్వీనర్ ప్రిన్సిపాల్ శ్రీ. జి ప్రమోద్ కుమార్ తెలియచేయడం అయినది. 10 వ తరగతి ఉతీర్ణత కల్గిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు, సOప్రదాయ ఐ. టి. ఐ. ట్రేడ్స్ తో పాటు, తాజా పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేసిన ఆడ్వాన్సడ్ టెక్నాలజీ సెంటర్ (A.T.C.,) లోని నైపుణ్యధారిత కోర్సులలో అడ్మిషన్లు అందుబాటులో ఉన్నాయి. ఆసక్తి గల అభ్యర్థులు అవసరమైన డాక్యూమెంట్లతో (ఎస్. ఎస్. సి. సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ, స్టడీ సర్టిఫికెట్స్, ఆధార్, ఫోటోలు మరియు మరియు నాలుగు సెట్లు జిరాక్స్ కాపీలు తీసుకొని సంబంధిత ఐ. టి. ఐ. లకు నేరుగా హాజరు అయ్యి అడ్మిషన్ పొందవచ్చును.

## భూభారతి పనులను వేగవంతం చేయాలి

**- కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి**

**సూర్య వేల్పూర్**



మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి సందర్శించారు .ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలోని పనితీరులను పరిశీలించారు. భూభారతి పనులను వేగవంతం చేయాలని సిబ్బందికి సూచనలు చేశారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులలో మాడ్యూల్స్ ప్రకారంగా ఎన్ని దరఖాస్తులు వచ్చాయి ఎంత మందికి నోటీసులు అందజేశారు ఎన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయి అనే వాటిపై ఆరా తీశారు. ప్రభుత్వం రైతులకు సమస్యలను తొలగించడానికి భూభారతి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని దీనిని సక్రమంగా నిర్వర్తించాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. నిబంధన ప్రకారం భూ సమస్యలు ఉన్నవారికి నోటీసులు ఇవ్వాలని త్వరితగతిన అయ్యే పనులకు మీ సేవల ద్వారా దరఖాస్తులు చేయించి పెండింగ్ పనులను పోస్ట్ చేయాలని తెలిపారు. రైతులకు ఏమైనా అపోహలు ఉంటే వివరించి చెప్పాలని సూచించారు.

# నిజామాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతి భేష్

## - రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ.గౌతమ్ కితాబు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతి భేషుగ్గా ఉందని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ సెక్రటరీ, మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ.గౌతమ్ జిల్లా యంత్రాంగం పనితీరును ప్రశంసించారు. ప్రత్యేకించి గడిచిన రెండు నెలల నుంచి ఇళ్ల నిర్మాణాలలో జిల్లా గణనీయమైన వృద్ధి సాధించిందని, రెండవ విడత ఇళ్ల మంజూరీ, గ్రౌండింగ్ లో ఆశించిన స్థాయి కంటే ఎక్కువ పురోగతి సాధించారని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డిని, సంబంధిత శాఖల అధికారులను అభినందించారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డీ వీపీ.గౌతమ్ బుధవారం నిజామాబాద్ జిల్లాలోని ఇందల్వాయి మండలం తిర్మన్ పల్లి, డిచ్పల్లి మండలం ఘన్ పుర్ గ్రామాలలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లబ్ధిదారులను కలిసి ఉచితంగా ఇసుక సరఫరా, బిల్లుల చెల్లింపులు, మేస్త్రీల చార్జీలు తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా దశల నిర్మాణాలను బట్టి వెంటదివెంట బిల్లులు చెల్లిస్తున్నామని, త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని లబ్దిదారులకు సూచించారు.

అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిపై మున్సిపల్ కమిషనర్లు, ఎం.పీ.డీ.ఓలు, ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో హౌసింగ్ ఎం.డీ గౌతం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల క్షేత్రస్థాయి పరిస్థితి గురించి ఒక్కో మండలం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎం.డీ కి వివరించారు. జిల్లా వ్యాప్తంగా 19,306 ఇళ్ళను కేటాయించాలని లక్ష్యం కాగా, 17,291 ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. వాటిలో 9,360 ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని, 5,541 ఇండ్ల నిర్మాణాలు వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయని అన్నారు. వీటిలో 4,647 ఇండ్లు బేస్మెంట్ దశలో, 665 ఇండ్లు గోడల దశలో, 229 గృహాలు స్లాబ్ లెవెల్ లో ఉన్నాయని తెలిపారు. ఆయా దశల నిర్మాణాలను పరిశీలిస్తూ, లబ్దిదారులకు వెంటవెంటనే బిల్లులు మంజూరు చేయడం జరుగుతోందని అన్నారు. ఇంటి నిర్మాణం ప్రారంభించేందుకు ఆర్థిక స్థోమత లేని లబ్దిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా లక్ష రూపాయల వరకు రుణం అందిస్తూ, నిర్మాణ పనులు చేపట్టేలా అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 2,637 మంది లబ్దిదారులకు రూ. 30.07 కోట్ల రుణాలు ఇప్పించామని, లబ్దిదారులను తామే రుణం కోసం సంప్రదిస్తూ, కొత్త వారికి మహిళా సంఘాలలో సభ్యత్వం కల్పిస్తూ రుణ సదుపాయం వర్తించేలా చొరవ చూపుతున్నామని అన్నారు. ఫలితంగా లబ్దిదారులు ఇంటి నిర్మాణాలకు ఆశించిన స్థాయిలో ముందుకు వస్తున్నారని తెలిపారు. అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తున్నప్పటికి ఇంటి నిర్మాణం చేపట్టేందుకు సుముఖంగా లేని వారి నుండి రాతపూర్వకంగా లేఖలు తీసుకుని, వారి స్థానంలో అర్హులైన ఇతరులకు ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డీ వీ.పీ.గౌతమ్ మాట్లాడుతూ, అర్హులైన వారి పేర్లు ఇందిరమ్మ లబ్దిదారుల జాబితా నుండి రద్దు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరేలా పూరి గుడిసెలు, పక్కా ఇల్లు లేని వారిని ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేలా ప్రోత్సహించాలని అధికారులకు హితవు పలికారు. ఇందిరమ్మ కమిటీల సహకారం తీసుకుని అర్హులైన లబ్దిదారులు అందరూ ఇంటి నిర్మాణం చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని సూచించారు. అదే సమయంలో అనర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాకుండా నిశిత పరిశీలన జరపాలని, ఈ విషయంలో ఎవరి ఒత్తిళ్లకు కూడా తలొగ్గకుడదని ఎం.డీ గౌతమ్ స్పష్టం చేశారు. ఇళ్ళ మంజూరీలో ఏ చిన్న తప్పిదం జరిగినా, అందుకు సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇంటి నిర్మాణానికి ఇసుక సమస్య తలెత్తకుండా హౌసింగ్ అధికారులు తహసిల్దార్ల ఎంపీడీవోలతో సమన్వయం చేసుకొని ఉచితంగా ఇసుక టోకెన్లు అందించాలని, ప్రభుత్వం నిర్ణయించిన మేరకే రవాణా చార్జీలు వసూలు చేసేలా పర్యవేక్షణ జరపాలని సూచించారు. దీనివల్ల ఇంటి నిర్మాణంలో లబ్ధిదారుల పైన ఎక్కువగా ఆర్థిక భారం పడకుండా ఊరటను అందించినట్లు అవుతుందని అన్నారు. కంకర, ఐరన్, సిమెంటు, ఇటుకలు ఇతర సామాగ్రి నిర్ణీత ధరలకే లబ్దిదారులకు అందించేలా మండల స్థాయి ధరల నియంత్రణ కమిటీ చర్యలు తీసుకోవాలని, మేస్త్రీలు నిర్ధారిత రుసుమును మాత్రమే నిర్మాణ చార్జీల కింద తీసుకునేలా చూడాలన్నారు. ఇందిరమ్మ బిల్లుల చెల్లింపులకు ఎలాంటి నిధుల కొరత లేదని, వారం వారం లబ్ధిదారులకు బిల్లులు చెల్లించడం జరుగుతోందని గుర్తు చేశారు. క్షేత్రస్థాయిలో తలెత్తున్న సాంకేతిక సమస్యలను కూడా ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరిగిందని అన్నారు. బ్యాంకు అకౌంట్ నెంబర్, ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్, పేర్ల నమోదు వంటి వాటిలో తప్పిదాల కారణంగా బిల్లుల చెల్లింపులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలు ఉండడంతో ఆధార్ కార్డు ఆధారంగా చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. లబ్ధిదారుల ఆధార్ కార్డు లింక్ అయి ఉన్న బ్యాంకు ఖాతాలోకి బిల్లు మొత్తం జమ అవుతుందని, వచ్చే వారం రోజులలోపు ఈ ప్రక్రియ అమలులోకి రానుందని ఎం.డీ గౌతమ్ వెల్లడించారు. కాగా, ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుల వివరాలను ప్రధాన మంత్రి ఆవాస్ పోర్టల్ లో వెంటవెంటనే అప్లోడ్ చేయాలని, జియో ట్యాగింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను అర్హులైన వారికి కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అర్బన్ ప్రాంతాలలో రెండు పడక గదుల అసంపూర్తి నిర్మాణాలను చేపట్టేందుకు, మౌలిక సదుపాయాల కల్పన కోసం అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఇతర అధికారులు క్షేత్రస్థాయిలో దృష్టికి వచ్చిన పలు సాంకేతిక ఇబ్బందులను ఎం.డీ దృష్టికి తేగా, వాటిని తక్షణమే పరిష్కరిస్తామని అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో అభయహస్తం కాలనీలో 4.32 ఎకరాల ప్రభుత్వ స్థలంలో జీం3 విధానంలో ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించి లబ్దిదారులకు అందించేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా యంత్రాంగానికి సూచించారు. ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ, ఇందిరమ్మ లబ్దిదారులు అందరూ ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకునేలా కృషి చేయాలని హౌసింగ్ ఎం.డీ గౌతమ్ సూచించారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియా, ట్రైనీ కలెక్టర్ కరోలినా చింగ్తియాన్ మావి, జెడ్పి సీఈఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, హౌసింగ్ జిల్లా పీ.డీ పవన్, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ ఈ.ఈలు, మున్సిపల్

# సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన

**సూర్య- నవీపేట్**

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వినయ్ కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో గల ప్రభుత్వ మోడల్ పాఠశాలలో బుధవారం సైబర్ క్రైమ్ నేరాల పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి సైబర్ క్రైమ్ నేరాల నిర్మూలన పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సైబర్ క్రైమ్ నేరాలు అరికట్టడంలో మీ యొక్క తల్లిదండ్రులకు, చుట్టుపక్కల వారికి మీరు అవగాహన కల్పించి, పోలీసులకు సహకరించాలని, సోషల్ మీడియాలో ఏపీకే ఫైల్స్, డిజిటల్ అరెస్టులు, ఓటీపీ మోసాలు, తెలియని వ్యక్తుల నుండి వచ్చే లింకులు ఓపెన్ చేస్తే కలిగే ప్రమాదాల గురించి విద్యార్థులకు వివరించడం జరిగిందని అన్నారు. సైబర్ క్రైమ్ నేరాల బారిన పడినప్పుడు సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930 నెంబర్ కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్ బిల్లును చట్టసభల్లో ప్రవేశపెట్టి 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

## -నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకుల పల్లి భూపతిరెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

బీసీ రిజర్వేషన్ బిల్లు ను చట్టసభల్లో ఆమోదించి 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించడానికి ఇండియా కూటమి కృషి చేస్తుందని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. బుధవారం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగిన కాంగ్రెస్ మహాధర్నాలో రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పాల్గొన్నారు. బీసీల రిజర్వేషన్ల కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాటం చేస్తామని, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన కొరకు ఎంతటికైనా పోరాడుతామని అన్నారు. బిసి రిజర్వేషన్లు సాధించే వరకు సాధించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల కల్పనలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈ మహా ధర్నాలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం నుంచి బీసీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పీఎం కిసాన్ ఏపీకే ఫైల్ తో మోసం

**సూర్య- నవీపేట్**

ప్రధానమంత్రి కిసాన్ యోజన ఏపీకే లింకు పై క్లిక్ చేయడంతో మండలానికి చెందిన ఒక వ్యక్తి ఫోన్ హ్యాక్ గురై ఖాతాలో నుండి 1 లక్ష 99 వేల 9 వందల 80 రూపాయలు సైబర్ క్రైమ్ నేరగాళ్లు ఖాతాలోకి బదిలీ జరిగిన ఘటన మండలంలో వెలుగు చూసింది. ఎస్సై వినయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల కి చెందిన ఒక వ్యక్తి తన యొక్క ఫోనుకు వాట్సాప్ గ్రూప్ నందు వచ్చిన పిఎం కిసాన్ ఏపీకే ఫైలు డౌన్లోడ్ చేసుకోవడంతో తనకు తెలియకుండానే తన ఖాతాలో నుంచి సుమారు లక్ష రూపాయల చొప్పున రెండుసార్లు మొత్తం 1 లక్ష 99 వేల 9 వందల 80 రూపాయలను సైబర్ క్రైమ్ నేరగాళ్లు వారి ఖాతాలోకి బదిలీ చేసుకున్నారు. విషయాన్ని ఆలస్యంగా అనగా గత సోమవారం గ్రహించిన బాధితుడు సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930 నంబర్ కు ఫోన్ లో ఫిర్యాదు చేయడంతో స్పందించిన సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ వారు నిందితుడి అకౌంట్లో ఉన్న 1 లక్ష 3 వేల రూపాయలను బదిలీ జరగకుండా చర్యలు తీసుకున్నారు. ఎవరైనా సైబర్ క్రైమ్ నేరాలకు గురైనప్పుడు వెంటనే హెల్ప్ లైన్ 1930 కి గోల్డెన్ హావర్ గా భావించి గంటలోపు ఫిర్యాదు చేస్తే వారి డబ్బులను తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఎస్సై అన్నారు. బాధితుడు ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని తెలిపారు. సోషల్ మీడియాలో వాట్సాప్, ఫేస్బుక్, టెలిగ్రామ్ నందు వచ్చే ఏపీకే ఫైల్ లను ఎట్టి పరిస్థితుల్లో ఓపెన్ చేయరాదని మరియు గుర్తుతెలియని వ్యక్తుల నుండి వచ్చే లింకుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

# ఏఎంసీకి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్ చిత్రపటానికి పాలభిషేకం

## - మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీకి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే మదన్మోహన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి పాలకవర్గ సభ్యులు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎన్నో ఏళ్ల నుండి పురాతన భవనంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ భవనము పురాతనంగా ఉండడంతో ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడంతో ఎమ్మెల్యే మదన్మోహన్ ప్రత్యేక దృష్టి సారించి ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీకి 2.34 కోట్ల రూపాయల నిధులు తక్షణమే మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే మదన్మోహన్ కు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు పాలకవర్గ సభ్యులు క్షీరాభిషేకం చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జొన్నలగడ్డ రాజు డైరెక్టర్లు నాగం శంకరయ్య గంగారెడ్డి , కంచర్ల శ్రీనివాస్ గుప్తా, ముప్పిడి హరి నారాయణ గుప్తా, నాగం శంకరయ్య, గంగారెడ్డి, కార్యదర్శి శ్రీకాంత్,, కమిటీ సిబ్బంది పలువు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్

## - పోరాటంతోనే ప్రత్యేక రాష్ట్రం..!

## - ఏఎంసీ చైర్పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి

**సూర్య ఎల్లారెడ్డి**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిస్వార్థంగా పనిచేసిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రజిత వెంకట్రాంరెడ్డి అన్నారు. బుధవారం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకల ను ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ కోసం నిస్వార్థంగా పోరాడిన మహానుభావులు. యువత ఆయన జీవితం నుంచి ప్రేరణ తీసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి సంకేతంగా నిలిచిన ప్రముఖ విద్యావేత్త, తెలంగాణ ఉద్యమ పితామహుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలోమార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు జొన్నల రాజు, డైరెక్టర్స్ కంచర్ల శ్రీనివాస్ గుప్తా, ముప్పిడి హరి నారాయణ గుప్త, నాగం శంకరయ్య, సెక్రటరీ శ్రీకాంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రొపెసర్ జయశంకర్ జయంతి

**సూర్య రాజంపేట**

రాజంపేట మండలంలోని కొండాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో మాజీ జెడ్పిటిసి కొండ హనుమాన్లు ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన టు వంటి వ్యక్తి అని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీజ. గ్రామస్తులు. కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.